క్లుప్తంగా

డిక్షనరీల పంపిణీ

కాగజ్‌నగర్ రూరల్: పోలీస్ మిత్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని గన్నారంలోని గిరిజన సంక్షేమ పాఠశాల విద్యార్థులకు 50 అట్లాస్ పుస్తకాలు, 10 ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు పంపిణీ చేశారు. కాగజ్‌నగర్ రూరల్ సీఐ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. ఈజ్‌గాం ఎస్సై కల్యాణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వయోవృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలి

కాగజ్‌నగర్ టౌన్: సీనియర్ సిటిజన్ సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ గురువారం ప్రకటనలో తెలిపారు. దేశంలోనే మొదటి సారిగా కేరళ ప్రభుత్వం వయోవృద్ధులకు సంక్షేమ కమిషన్‌ను ఏర్పాటు చేశారన్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ కమిషన్ వల్ల రాష్ట్రంలోని 40 లక్షల మంది లాభపడుతారని, ప్రస్తుత పద్ధతితో నష్టం జరుగుతుందన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ

బెజ్జూర్: మండలంలోని అంబగట్ట గ్రామ పంచాయతీలో నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణానికి పంచాయతీరాజ్ ఏఈ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ శ్రీవర్ధన్‌లు గురువారం భూమిపూజ చేశారు. భవన నిర్మాణానికి తలండి కల్పన తిరుపతి మాజీ సర్పంచ్ భార్య తన సొంత భూమిని విరాళంగా అందించడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం


బ్యాంకు మేనేజర్‌ను సన్మానిస్తున్న ఐకేపీ సిబ్బంది

దహెగాం: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఐకేపీ ఏపీఎం ప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నవీన్‌కుమార్ లక్సెటిపేట్‌కు బదిలీ కావడంతో గురువారం స్థానిక టీజీబీ ఆవరణలో సన్మానించారు. మండల ప్రజలకు మేనేజర్‌గా సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు దుర్గం నిర్మల, ఐకేపీ సీసీలు మహేశ్, మల్లేష్, మహిళా సంఘాల సభ్యులు, వ్యాపారులు పాల్గొన్నారు.

షీటీం సేవలపై అవగాహన


కళాశాల విద్యార్థులతో షీటీం సభ్యులు

కాగజ్‌నగర్ టౌన్: పట్టణంలోని ప్రైవేట్ కళాశాల విద్యార్థులకు షీటీం సేవలపై గురువారం అవగాహన కల్పించారు. షీటీం ఏఎస్సై సునీత మాట్లాడుతూ.. విద్యార్థినుల పట్ల పోకిరీలు అసభ్యంగా ప్రవర్తించిన, వేధించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈవ్‌టీజింగ్, చిన్నారులపై జరుగుతున్న నేరాలు, మూఢనమ్మకాలు, బాల్య వివాహాల గురించి వివరించారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు స్వప్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం


సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

కౌటాల: బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని జిల్లా ఉపాధ్యక్షుడు బండి రాజేందర్‌గౌడ్ అన్నారు. కౌటాలకు చెందిన బండి రాజేందర్‌గౌడ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆయనను గురువారం మండల కేంద్రంలో బీజేపీ నాయకులు సన్మానించారు. పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. బీజేపీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆత్రం భూమయ్య, మధుకర్, అశోక్, ఇస్తారి, మధునయ్య, మారుతి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో కృత్యాల ప్రదర్శన

లింగాపూర్: మండలానికి చెందిన వివిధ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం కృత్యాల ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ప్రదర్శనలను ఎంఈవో శ్రీనివాస్ చూసి, ఉపాధ్యాయులను సన్మానించారు.

గంగమ్మ ఒడికి గణనాథుడు


శిశుమందిర్‌లో పూజలు చేస్తున్న మహిళలు

సిర్పూర్(టి): ఆయా గ్రామాల్లో గురువారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి, శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలోని నాగమ్మ చెరువులో నిమజ్జనం చేశారు. ఎస్సై కమలాకర్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

దహెగాం: మండలంలోని చిన్న ఐనం గ్రామంలో గురువారం వినాయకుడి నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయకుడికి తొమ్మిది రోజుల పాటు పూజలందించారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గణనాథుడిని పుర వీధుల గుండా ఊరేగిస్తూ.. గ్రామ సమీపంలోని వాగులో నిమజ్జనం చేశారు.

బెజ్జూర్: అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఎస్సై సత్తార్ పాషా అన్నారు. గురువారం చిన్న సిద్దాపూర్ గ్రామంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తకిరే శ్రీనివాస్, గ్రామపెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

56 రకాల నైవేద్యాలు..

కాగజ్‌నగర్ రూరల్: మండలంలోని లక్ష్మీనగర్ గ్రామంలోని లిటిల్ గణేశ్‌మండలి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గణనాథుడికి 56 రకాల నైవేద్యాలను భక్తులు సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు పుల్లం వెంకటేశ్, సంతోష్, తిరుమల్, అభిరాం, అజయ్, అభినవ్, నిఖిల్, మహిళలు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని గణేశ్ నిమజ్జనాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బ్రాహ్మణవాడలోని గణపయ్య విగ్రహాలను పట్టణంలోని పెద్దవాగులో నిమజ్జనం చేశారు. మొదట తోపుడు బండిని అలంకరించి పండరినాథ్ ఆలయం నుంచి కేశవనాథస్వామి ఆలయం, గణేశ్ మందిర్ మీదుగా భక్తులు భజన చేస్తూ పెద్దవాగు వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాలకు ప్రత్యేక పూజలు, మంగళహారతి, మహామంత్రపుష్పాని చేపట్టి పెద్దవాగులో గణపతి బప్పా మోరియా.. తుల్వావర్షి లౌకరియా అంటూ నిమజ్జనం చేశారు.

లింగాపూర్: మండలంలోని పిక్లాతండా, లోద్దిగుడా, జాముల్‌ధర, వంకామద్ది, కొత్తపల్లి, బోర్‌పల్లి, గుమ్నూర్, కంచన్‌పల్లి, భీమానాయక్‌తండా, పూలిసింగ్‌తండా, మోతీపటార్ గ్రామాల్లో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు. గ్రామస్తులు, భక్తుల డప్పుచప్పుళ్లతో ఊరేగిస్తూ గ్రామశివారులో పెద్ద వాగులో నిమజ్జనం చేశారు.

గణనాథుడికి 21 రకాల ప్రసాదాలు

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని శిశుమందిర్‌లో నెలకొల్పిన గణేశ్ మండపంలో గురువారం గణనాథుడికి ఆచార్య బృందం 21 రకాల ప్రసాదాలు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఓం సాయి గణేశ్ మండలి వద్ద మహిళలు సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ఏకరూప దుస్తులతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేపట్టారు. సీఐ బాలాజీ వరప్రసాద్, డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాదరావు, బీజేపీ జిల్లా నాయకుడు అరిగెల నాగేశ్వర్‌రావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ గణపతి ఆలయంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద గురువారం చప్పన్ బోగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వినాయకుడికి ఇష్టమైన 56 రకాల నైవేద్యాలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గణేశ్ మండపం వద్ద కుంకుమ పూజ

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని ద్వారకానగర్ కాలనీలోని ద్వారకాయువజన గణేశ్ మండపం వద్ద గురువారం కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

కెరమెరి: మండలంలోని విద్యానగర్‌లోని గణేశ్ మండపం వద్ద మహిళలు గురువారం 301 పిండి దీపాలతో ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని బెస్తావాడ, శివలయం, సేవాదాస్ నగర్, విద్యానగర్, నెహ్రూనగర్, చందుగూడలో గణపయ్యలకు పూజలు నిర్వహించారు.


మంగళహారతులతో మహిళలు


గణనాథుడికి నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు


కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు


జిల్లా కేంద్రంలో శోభాయాత్రగా వెళ్తున్న భక్తులు

అదుపు తప్పితే అంతే..!


కౌటాల- కాగజ్‌నగర్ ప్రధాన రహదారిపై వెంకట్రావ్‌పేట సమీపంలోని సిర్పూర్(టి) మండలం పెద్దవాగు సమీపంలోని కల్వర్టు కోతకు గురైంది. ఈ రహదారిపై ప్రతీ రోజు వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వాహనదారులు గుంతను గమనించకుండా అదుపు తప్పి మాత్రం అంతే సంగతి. కనీసం హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

\- కౌటాల

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

కాగజ్‌నగర్ టౌన్: స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పని చేయాలని ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. గురువారం దహెగాం మండలానికి చెందిన పలువురు బీజేపీ కార్యకర్తలు ఎమ్మెల్సీ దండె విఠల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాళ్లపల్లి రామారావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాతగంటి భీమన్న, గజ్జల జయలక్ష్మి, సురేశ్, పోగుల రమేశ్, ముజాహిద్, తదితరులు పాల్గొన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ దండె విఠల్

గిరిజనుల సమగ్ర అభివృద్ధికి చర్యలు

రెబ్బెన: గిరిజనుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని ఎంపీడీవో శంకరమ్మ అన్నారు. పీఎం జన్‌మన్, పీఎం జుగా పథకం ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మండలంలోని రోళ్లపాడులో గురువారం ఆది కర్మయోగి అభియాన్ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గిరిజనుల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్రప్రభుత్వం ప్రధానమంత్రి జనజాతీయ అదివాసీ న్యాయ మహాఅభియాన్, జనజాతీయ గ్రామీణ ఉత్కర్ష్ అభియాన్ పథకాల ద్వారా గిరిజనులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించేందుకు రాష్ట్ర స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. గ్రామాల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి గిరిజనుల అభివృద్ధి కోసం చర్యలు చేపడుతోందని అన్నారు. గిరిజన సంక్షేమశాఖ ప్రతినిధి రాథోడ్ రవీందర్, ఎంఈవో వెంకటేశ్వర్, పంచాయతీ కార్యదర్శి ప్రేమలత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జమున, సీహెచ్‌వో జగదీష్, ఉపాధ్యాయులు రవీందర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో శంకరమ్మ

ఐరన్ బ్రిడ్జి పరిశీలన

తిర్యాణి: మండలంలోని గడలపెల్లి శివారులో పామడుగు వాగుపై సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన ఐరన్ బ్రిడ్జిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్ నియోజకవర్గంలో అటవీ ప్రాంతంలో ఐరన్ బ్రిడ్జి నిర్మించడం కోసం గడలపెల్లిలో పరిశీలించడానికి వచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా నాయకుడు జువ్వాజి అనిల్ గౌడ్, ఫారెస్టు రెంజ్ అధికారి శ్రీనివాస్ ఉన్నారు.


పరిశీలిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలి

- ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు

పెంచికల్‌పేట్/కాగజ్‌నగర్‌రూరల్: ప్రభుత్వ పథకాలు అర్హులకు అందాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు అన్నారు. కాగజ్‌నగర్ మండలం వంజీరి రైతువేదికలో 100 మంది, పెంచికల్‌పేట్ మండలం కేంద్రంలోని రైతు వేదికలో 17 మంది లబ్ధిదారులకు గురువారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. లబ్ధిదారులకు బిల్లులు త్వరతగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అంతకు ముందు పెంచికల్‌పేట్ మండలం పోతేపల్లి పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవోలు ఆల్బర్ట్, కోట ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ చిన్ను, బీజేపీ మండల అధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు సత్యనారాయణ, ఘనపురం నాగేష్, గణపతి, నానయ్య తదితరులు పాల్గొన్నారు.


పెంచికల్‌పేట్: మంజూరు పత్రాలు ఇస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌బాబు

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

సిర్పూర్(టి): సిర్పూర్(టి) రైల్వేస్టేషన్ నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం స్థానిక రైల్వేస్టేషన్‌లో పట్టుకున్నట్లు తహసీల్దార్ రహీముద్దిన్ తెలిపారు. రైలు మార్గం ద్వారా మహారాష్ట్రకు అక్రమంగా బియ్యం తరలిస్తున్నారనే పక్కా సమాచారం రావవడంతో సిర్పూర్(టి) ఎస్సై కమలాకర్‌తో కలిసి తణిఖీలు నిర్వహించారు. ఇందులో 25 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. రేషన్ బియ్యం విలువ సుమారు రూ. 90 వేల వరకు ఉంటుందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


పట్టుకున్న రేషన్ బియ్యంతో తహసీల్దార్, ఎస్సై

ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలి భవనంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గురువారం కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జియా ఉల్‌హక్, సురవర్ధన్‌లు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణ చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్: సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా పటణం, మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలంలోని రాస్పెల్లి, గన్నారం, ఆరెగూడ, భట్టుపల్లి, తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ, ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోని విద్యార్థులు మంచి స్థానాల్లో స్థిరపడాలని సూచించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై సందీప్‌ను శాలువాతో సన్మానించారు.

వాంకిడి: మండల కేంద్రంలోని వాంకిడి కలాన్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ప్రతిభ కనబర్చినవారికి బహుమతులు అందజేశారు. అంతకు ముందు సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్‌ఎం ఉప్రె వినేష్, ఉపాధ్యాయులు బేగం, ప్రియాంక పాల్గొన్నారు.


నృత్యం చేస్తున్న చిన్నారులు


విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయులు

ప్రయోగాలపై విద్యార్థులకు అవగాహన


ప్రయోగాన్ని చూపిస్తున్న జిల్లా రిసోర్స్ పర్సన్

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ మండలంలోని విలేజ్ నెం 5లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మోబైల్ సైన్స్ ల్యాబ్ ప్రయోగాలపై అవగాహన కల్పించారు. జిల్లా రిసోర్స్ పర్సన్ మామిడాల తిరుపతయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుబాటులో లేని ప్రయోగాలను ఈ మోబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. 260 మంది విద్యార్థులు పాల్గొని ప్రయోగాలను పరిశీలించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తపన్ రాయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

తిర్యాణి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం భోజనం అందించాలని డీపీవో భిక్షపతిగౌడ్ అన్నారు. మండలంలోని ఉల్లిపిట్ట జీపీలోని దంతన్‌పల్లి, భీమ్‌జీగూడ జీపీలోని బుగ్గ గూడ, గిన్నెధరి బాలికల ఆశ్రమ పాఠశాలను ఎంపీడీవో మల్లేశ్‌తో కలిసి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, శుద్ధమైన తాగునీరు అందించాలన్నారు. గిన్నెధరిలో పీహెచ్‌సీ, మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వార్డులు, రికార్డులు తనిఖీ చేసి జ్వర బాధితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. వైద్యశిబిరాలు నిర్వహించి ఇంటింటికి మందులు పంపిణీ చేయాలన్నారు. ఆయన వెంట సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న డీపీవో భిక్షపతిగౌడ్

అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో నాణ్యమైన విద్య

వాంకిడి: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పేద గ్రామీణ వర్గాల వారికి నాణ్యమైన విద్య అందించనున్నట్లు విద్యార్థి సేవా విభాగం డైరెక్టర్ డాక్టర్ వై.వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ప్రొఫెసర్ వెంకటరమణతో కలిసి గురువారం సందర్శించి మాట్లాడారు. ఓపెన్ డిగ్రీలో చేరే వారిలో పీవీటీజీ ఆదివాసీలకు సమత సపోర్ట్ స్కీమ్ ద్వారా రూ.500 అందించనున్నట్లు తెలిపారు. ట్రాన్స్‌జెండర్లకు ఉచిత విద్య అందిస్తామన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కనకయ్య మాట్లాడుతూ కళాశాలలో ఓ పెన్ డిగ్రీ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం


మధుకుమార్‌ను సన్మానిస్తున్న జీఎం విజయ భాస్కర్‌రెడ్డి

రెబ్బెన: బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రి డీవైసీఎంవోగా పనిచేసి రామక్రిష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి డీవైసీఎంవోగా బదిలీపై వెళ్తున్న ఎం.మధుకుమార్‌ను గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో గురువారం సన్మానించారు. ఏరియా జీఎం విజయ భాస్కర్‌రెడ్డి ఏరియా అధికారులతో కలిసి ఆయన్ను శాలువా కప్పి సత్కరించారు. సీఎంవోఏ అధ్యక్షుడు పీవో మచ్చగిరి నరేందర్, ఎస్‌వోటూజీఎం రాజమల్లు, డీజీఎం ఉజ్వల్‌కుమార్, శ్రీనివాస్‌రావు, ఎస్‌కే మదీనా బాషా, అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

వాంకిడి: ఎంపీడీవోగా ఖాజా అజీజుద్దీన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రవీణ్ కుమార్ ఇటీవల పదవీ విరమణ పొందగా సుధాకర్ రెడి బాధ్యతలు తీసుకున్న రెండు రోజులకు తిరిగి పెంచికల్‌పేట్‌కు వెళ్లారు. ఇక్కడ ఎంపీవోగా విధులు నిర్వహిస్తున్న ఖాజా అజీజుద్దీన్‌కు అదనపు ఎంపీడీవో బాధ్యతలు అప్పగించారు.

ఘనంగా ఎల్ఐసీ వారోత్సవాలు

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని ఎల్ఐసీ కార్యాలయంలో బీమా వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సంస్థలో పనిచేసిన సీనియర్ ఏజెంట్లను సన్మానించారు. బ్రాంచ్ మేనేజర్ సుభాష్ మాట్లాడుతూ ఎల్ఐసీ సంస్థ ప్రారంభించి 69 ఏళ్లు పూర్తయ్యాయని, కోట్ల రూపాయల లాభాలతో సంస్థ ముందుకు సాగుతుందన్నారు. దేశంలో ప్రతి ఒక్కరికి బీమా కల్పించడమే ఎల్ఐసీ లక్ష్యమన్నారు. ఇప్పటివరకు చాలా మందికి బీమా అందించడం జరిగిందని తెలిపారు. డీవోలు సింగం నర్సయ్య, శ్రీధర్, ఏజెంట్లు బట్టుపల్లి అశోక్, సతీశ్, తిరుపతి, శ్రీనివాస్, రాజు, అరుణ్, శ్రీరామ్, మల్లేశ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.